సమస్యలు తక్షణం పరిష్కరించాలి

- జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లక్ష్మి
- గద్వాల గిరిజన వసతిగృహం ఆకస్మికంగా తనిఖీ

7



మాట్లాడుతున్న జోగులాంబ జోన్ డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్

అప్రమత్తంగా ఉండాలి

జోగులాంబ జోన్ డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్

గద్వాల క్రైం/అలంపూర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): జోగులాంబ గద్వాల జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని జోగులాంబ జోన్ డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ అధికారులకు సూచించారు. బుధవారం ఆయన గద్వాల ఎస్పీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి హాజరై మాట్లాడారు. ఎన్నికల సమయం ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకదశ అని, ప్రతీ ఓటరు భయపడకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు ప్రశాంత వాతావరణం కల్పించాలన్నారు. జిల్లాలోని సున్నితమైన, అతి సున్నితమైన బూత్‌ల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన బందోబస్తు ప్రణాళికను డీఐజీకి ఎస్పీ వివరించారు. అంతకుముందు ఆయన అలంపూరులోని జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ శంకర్, డీఎస్పీ మొగులయ్య, గద్వాల, అలంపూర్, శాంతినగర్ సీఐలు, ఎస్ఐలు ఉన్నారు.

టర్ఫ్ వికెట్ పిచ్ రెడీ

- ఎండీసీఏ మైదానంలో త్వరలో అందుబాటులోకి
- దేశవాళి, రంజీ పోటీల నిర్వహణకు అనువు
- రూ.65 లక్షల వ్యయంతో చేపట్టిన హెచ్‌సీఏ
- త్వరలోనే పెవిలియన్ నిర్మాణ పనులు

6



ఎండీసీఏ మైదానంలో టర్ఫ్ వికెట్ పిచ్‌ను పరిశీలిస్తున్న అధికారి

పోటీ లేకుండా పట్టాభిషేకం

గ్రామ పంచాయతీ ఎన్నికల పర్వం ఊపందుకున్నది. రెండు విడతల ఎన్నికలకు నామినేషన్ల సమర్పణ పూర్తయ్యింది. మూడో విడత ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. ఒక వైపు ఈ ప్రక్రియ కొనసాగుతుండగా, మరో వైపు పలు గ్రామాల్లో సర్పంచు, వార్డు మెంబర్ స్థానాలు మొదటి విడతలో పలు చోట్ల ఏకగ్రీవమయ్యాయి. మరికొన్ని గ్రామాల్లో ఏకగ్రీవ చేసుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు సాగుతున్నాయి.

- పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాల జోరు
- పలు చోట్ల గ్రామస్థుల తీర్మానాలు
- మరికొన్ని ఊర్లలో కొనసాగుతున్న యత్నాలు
- గద్వాల జిల్లాలో మొదటి విడతలో 15 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం
- 91 గ్రామ పంచాయతీలలో పోటీకి సిద్ధమైన అభ్యర్థులు
- నాగర్‌కర్నూల్ జిల్లాలో 14 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం
- 137 సర్పంచ్ స్థానాలకు పోటీలో 452 మంది అభ్యర్థులు
- వనపర్తి జిల్లాలో 5 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం

గద్వాల/ధరూరు/నాగర్‌కర్నూల్‌టౌన్/వనపర్తి, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): జోగులాంబ గద్వాల జిల్లాలో మొదటి విడుత నామినేషన్ల ఉపసంహరణ బుధవారం 3 గంటలకు ముగిసింది. మొదటి విడతలో గద్వాల, ధరూర్, గట్టు, కేటీదొడ్డిలోని 106 గ్రామ పంచాయతీలలో 974 వార్డు మెంబర్లకు నామినేషన్లు స్వీకరించారు. ఇందులో ఇద్దరు అంతకంటే ఎక్కువ మంది నామినేషన్ వేసిన గ్రామాల్లో చర్చల ద్వారా ఒక అభిప్రాయానికి వచ్చి కొందరు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో ఆయా గ్రామాలలో ఒక్కక్క అభ్యర్థి మాత్రమే మిగిలి పోవడంతో ఆ గ్రామాలు ఏకగ్రీవం అయ్యాయి. ఇలా జిల్లాలో ఏకగ్రీవమైన 15 గ్రామ పంచాయతీల వివరాలు గద్వాలలో కుర్వ సరస్వతి(కుర్వపల్లి), రాణి(ఈడిగోనిపల్లి), బోయ రాముడు(ముల్కలపల్లి), ధరూర్ మండలంలో వెంకట్రామిరెడ్డి(ర్యాలంపాడు), చింతరేవుల శారదమ్మ(జాంపల్లి), సావిత్రమ్మ (డ్యాగదొడ్డి) బాపని నవరన్న(చిన్నపాడు), కేటీదొడ్డి మండలంలో పెద్ద జయన్న(రంగాపురం)రాజశేఖర్(చింతలకుంట) గట్టు మండలంలో బుడుకుల గోవిందమ్మ(తుమ్మలపల్లి), గొల్ల లక్ష్మి(తారాపురం) పార్వతమ్మ(ముచ్చోనిపల్లి), బాలకృష్ణనాయుడు(ఆరగిద్ద) శకుంతల (లింగాపురం) కుర్వ ఆంజనేయులు (పెంచికలపాడు) గ్రామాలలో సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. అనంతరం ధరూర్ మండల కేంద్రంలో ర్యాలం పాడు గ్రామ సర్పంచుగా ఏకగ్రీవమైన బి.వెంకట్రామిరెడ్డిని సన్మానించారు. ఏకగ్రీవాలైన సర్పంచు అభ్యర్థులకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు పూర్తి పరిశీలన తర్వాతనే ఏకగ్రీవ ప్రకటన చేస్తామని తెలిపారు. కాగా లక్షల రూపాయాలతో వేలం ద్వార ఏకగ్రీవం అయిన గ్రామాలలో పోటీ బలంగా ఉంది. ఇందులో కొండపల్లి, వీరాపురం, పుటాన్‌పల్లి, మిట్టదొడ్డి, గొర్లఖాన్‌దొడ్డి, అంతంపల్లి గ్రామ పంచాయతీలు ఉన్నాయి.



గట్టు మండలం : ఏకగ్రీవమైన లింగాపూర్ పంచాయతీ కార్యాలయం

నాగర్‌కర్నూల్ జిల్లాలో..

నాగర్‌కర్నూల్ జిల్లాలో మొదటి విడతలో 151 గ్రామపంచాయతీలకు గాను 14 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. 137 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరుగనున్నాయి. అందులో 452 మంది సర్పంచు అభ్యరులు, 2,024 మంది వార్డు అభ్యర్థులు బరిలో నిలిచారు. కల్వకుర్తి మండలంలో 3 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. వెల్దండ మండలంలో 4ఏకగ్రీవం అయ్యాయి. వంగూరు మండలంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లి పంచాయతీ ఏకగ్రీవం అయ్యింది. ఊర్కొండ మండలంలో 2 గ్రామపంచాతీయలు ఏకగ్రీవం అయ్యాయి. తాడూరు మండలంలోని ఎట్టిదర్‌పల్లి ఏకగ్రీవం అయ్యింది. తెల్కపల్లి మండలం 3 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయినట్లు అధికారులు తెలిపారు.

వనపర్తి జిల్లాలో..

వనపర్తి జిల్లాలో 5 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. ఖిల్లాఘణపూర్ మండలంలోని కర్నెతండా సర్పంచ్ స్థానానికి శాంతినాయక్ ఏకగ్రీవమయ్యారు. కోతులకుంట సర్పంచ్ స్థానానికి చంద్రమ్మ ఒక్కరే నామినేషన్ వేయడంతో ఆమె ఏకగ్రీవమైంది. గోపాల్‌పేట మండలంలోని లక్ష్మీదేవిపల్లి సర్పంచ్(బంగారయ్య) స్థానానికి, వార్డు స్థానాలకు ఒక్కొక్క నామినేషన్ వేశారు. దీంతో అన్ని స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. అముదాలకుంట తండా సర్పంచ్ స్థానానికి శంకర్ నాయక్ ఒక్కరే నామినేషన్ వేయడంతో సర్పంచ్‌గా ఏకగ్రీవం చేశారు. పెద్దమందడి మండలంలో నాగులకుంట తండా సర్పంచ్ అభ్యర్థిగా మణెమ్మ ఒక్కరే నామినేషన్‌వేయడంతో ఆ స్థానం ఏకగ్రీవం అయ్యింది.

రేపటి నుంచి రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నీ

- పాల్గొననున్న 34 జట్లు
- కబడ్డీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తిగౌడ్

6

తాగునీటి కోసం గ్రామస్థుల రాస్తారోకో

- ఖాళీ బిందెలు, డ్రమ్ములతో ఆందోళన

కొనసాగుతున్న భూ నిర్వాసితుల రిలే నిరాహారదీక్షలు

6

దూరవిద్య.. ఉన్నతికి మార్గం

- ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఓపెన్ పది-3238, ఓపెన్ ఇంటర్ - 5403 అడ్మిషన్లు

మహిమాన్వితం మద్దిమడుగు క్షేత్రం

- వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

7

జోరుగా మూడో విడత నామినేషన్ల స్వీకరణ

- గద్వాల జిల్లాలో సర్పంచుకు 38, వార్డు మెంబర్లకు 49 నామినేషన్లు దాఖలు
- నాగర్‌కర్నూల్ జిల్లాలో సర్పంచ్‌కు 79, వార్డు మెంబర్లకు 62 నామినేషన్లు
- వనపర్తి జిల్లాలో సర్పంచ్ కోసం 45, వార్డు మెంబరు కోసం 47 నామినేషన్లు



ఎర్రవల్లి: నామినేషన్ దాఖలు చేస్తున్న తిమ్మాపురం సర్పంచ్ అభ్యర్థి నాగమ్మ

గద్వాల/అచ్చంపేట/వనపర్తి, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): మూడో విడత నామినేషన్లు బుధవారం ప్రారంభం అయ్యాయి. జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అధికారులు నామినేషన్లు స్వీకరించారు. గద్వాల జిల్లాలో ఎర్రవల్లి, ఇటిక్యాల, మానవపాడు, ఉండవెల్లి, అలంపూర్ మండలాల్లో మొత్తం 75 సర్పంచు, 700 వార్డు మెంబర స్థానాలకు నామినేషన్లు స్వీకరించారు. ఇందులో ఎర్రవల్లిలో మొదటిరోజు సర్పంచుకు 14, వార్డు మెంబర్లకు 20, ఇటిక్యాలలో సర్పంచుకు 6, వార్డు మెంబర్లకు 12, ఉండవెల్లిలో సర్పంచుకు 5, వార్డు మెంబర్లకు 4, అలంపూర్‌లో సర్పంచుకు 9, వార్డు మెంబర్లకు 10, మానవపాడులో సర్పంచు స్థానానికి 4 నామినేషన్లు దాఖలయ్యాయి. వార్డు మెంబరు స్థానానికి నామినేషన్ వేయలేదు. మొత్తం జిల్లాలో సర్పంచు స్థానాలకు 38, వార్డు మెంబరు స్థానాలకు 49 నామినేషన్లు దాఖలు అయ్యాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలోని 6 మండలాల్లో 141 సర్పంచ్ స్థానాలకు, 1,221 వార్డు మెంబర్ల స్థానాలకు అధికారులు నామినేషన్లు స్వీకరిస్తున్నారు. సర్పంచ్ స్థానాలకు 79, వార్డు మెంబర్ల స్థానాలకు 62 నామినేషన్లు దాఖలయ్యాయి. వనపర్తి జిల్లాలోని 5 మండలాల్లో 87 సర్పంచ్ స్థానాలకు, 806 వార్డు మెంబర్ల స్థానాలకు అధికారులు నామినేషన్లు స్వీకరించారు. సర్పంచ్ స్థానం కోసం 45, వార్డు మెంబర్ స్థానం కోసం 47 నామినేషన్లు దాఖలు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారులు తెలిపారు.

జోగులాంబ గద్వాల జిల్లా... మూడో విడతలో మొదటి రోజు నామినేషన్ల వివరాలు

మండలం	గ్రామాలు	సర్పంచులు	వార్డులు
ఎర్రవల్లి	15	14	20
ఇటిక్యాల	14	06	12
మానవపాడు	17	04	00
ఉండవెల్లి	15	05	04
అలంపూర్	14	09	10
మొత్తం	75	38	46



పగలు ప్రచారం.. రాత్రి మంతనాలు

- ప్రధానంగా కుల పెద్దలతో సంప్రదింపులు
- సామాజిక వర్గాల వారీగా సమావేశాలు
- గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రయత్నాలు

7

సమన్వయంతో పని చేద్దాం

- స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి

6



ఓటు చోరీ కరపత్రాలను విడుదల చేస్తున్న శివసేనారెడ్డి, నాయకులు

కొరవడిన నిఘా!

- హోటళ్లు, బేకరీలలో కరువైన తనిఖీలు
- పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బిర్యానీ సెంటర్లు
- కల్తీ పదార్థాలతో ఇబ్బంది పడుతున్న జనం



పట్టణంలోని ఒక హోటల్‌లో ఇడ్లీలో కనిపించిన జెర్రీ (ఫైల్)

వనపర్తిటౌన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): వనపర్తి పట్టణంలోని పలు హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, బేకరీలు, స్వీట్ హౌస్‌లు, బార్‌లపై ఫుడ్ సేఫ్టీ, మునిసిపల్ హెల్త్ అసిస్టెంట్ అధికారుల పర్యవేక్షణ కరువైంది. అపరిశుభ్రమైన వంట గదులు.. రోజుల తరబడి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, వాడిన వంట నూనెను పలుమార్లు వినియోగించడం ఇలా ఇష్టానుసారంగా హోటళ్ల నిర్వాహకులు వ్యవహరిస్తారనే ఆరోపణలు వస్తున్నాయి. ఎవరైన ఫిర్యాదు చేస్తే తప్ప ఫుడ్ సేఫ్టీ అధికారులు, మునిసిపల్ హెల్త్ అసిస్టెంట్ అధికారులు తనిఖీలు చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఫ్రిజ్‌లో నిల్వ ఉంచుతున్న మాంసం..

వంటలు తాజా కూరగాయాలు, శుభ్రమైన మటన్, చికెన్‌లతో తయారు చేయాల్సి ఉండగా అధిక రోజులు నిల్వ చేస్తున్న మటన్, చికెన్‌లతో వండి కస్టమర్లకు వడ్డిస్తున్నారు. ఎప్పుడో ఒకసారి అధికారులు తనిఖీలు జరపగా వాటి తాలుకు నిజాలు బయటపడుతున్నాయి. గతేడాది జూలై 24న ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టణంలోని పలు భోజన హోటళ్లు, బేకరీలు, చికెన్ సెంటర్లలో తనిఖీలు చేసి నిల్వ ఉంచిన మాంసాన్ని గుర్తించారు. పరీక్షించేందుకు శాంపిళ్లు తీసుకెళ్లారు. కానీ నేటికి ఫలితం లేదు. అంతేకాకుండా ఈ ఏడాది మే 5వ తేదీన వనపర్తి కొత్తబస్టాండ్ దగ్గరలోని ఒక హోటల్‌లో కస్టమర్ తింటున్న ఇడ్లీలో జెర్రీ వచ్చింది. ఇలాంటి సంఘటనలు జిల్లాలోని జరుగుతూనే ఉన్నాయి. కానీ అధికారుల్లో మాత్రం చలనం లేకుండాపోతుందని స్థానికులు వాపోతున్నారు.

ఒక్క వనపర్తి పట్టణంలో హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్‌లు, బేకరీలు కలిపి సుమారు 200 నుంచి 300 వరకు ఉన్నాయి. వీటి సంఖ్య జిల్లా వ్యాప్తంగా తీసుకుంటే వేలల్లో ఉంటుంది. ఇంతటి వ్యవహారంలో అధికారులు ఎందుకింత నిర్లక్ష్యంగా ఉంటున్నారని విమర్శిస్తున్నారు.



హంసవాహనంపై విహరిస్తున్న స్వామివారు

కనుల పండువగా తెప్పోత్సవం

మల్దకల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ పట్టణంలో వెలసిన లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం 8 శేషవాహనంపై శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీనివాసుడిని ఆశీనులను చేసి దేవుని పుష్కరిణిలో తెప్పోత్సవం కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి శ్రీనివాసుడి కల్యాణం జరిపించారు. కల్యాణం అనంతరం గజవాహనంపై శోభాయాత్ర నిర్వహించారు.గురువారం రథోత్సవ కార్యక్రమం నిర్వహించడానికి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రారెడ్డి, పండితులు మధుసూదనాచార్యులు, రమేశాచార్యులు, రవి ఆచార్యులు, నాగరాజుశర్మ, వాల్మీకీ పూజారులు పాల్గొన్నారు.

చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు



పోలీసు అధికారులకు సూచనలు చేస్తున్న ఎస్పీ సునీత రెడ్డి

పెబ్బేరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి):ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఎస్పీ సునీత రెడ్డి సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా బుధవారం పెబ్బేరు పట్టణంలోని కొల్లాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులకు సూచనలు చేశారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేసే నగదు, మద్యం, బంగారం వంటివి రవాణా చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. ఎన్నికల సమయంలో చట్టాన్ని అతిక్రమించే వ్యక్తులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ఆమె వెంట డీఎస్పీ వెంకటేశ్వర్ రావు, ఎస్సైలు యుగేంధర్‌రెడ్డి, దివ్య, పోలీసు సిబ్బంది ఉన్నారు.

'ప్రోత్సాహకం' దక్కేనా?

- ఏకగ్రీవ పంచాయతీలకు రూ. 10 లక్షలు
- ప్రకటించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం
- ఇప్పటికీ మంజూరు కాని నిధులు

7

నేత కార్మికుల కష్టాలకు చెక్

- 90 శాతం సబ్సిడీపై అందజేత
- కోడ్ కూతతో నిలిచిన జాకార్డు లిఫ్టింగ్ యంత్రాలు
- పంచాయతీ ఎన్నికల తర్వాత పంపిణీ

అయిజ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): చేనేత కార్మికుల కష్టాలకు చెక్ పడనుంది. నేతన్నలకు శారీరక శ్రమ తగ్గించడానికి 90శాతం సబ్సిడీతో జాకార్డు లిఫ్టింగ్ యంత్ర పరికరాలు పంపిణీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. జోగులాంబ గద్వాల జిల్లాలో గద్వాల, అయిజ, అలంపూర్, రాజోళి (4) క్లస్టర్లు ఉన్నాయి. ఈ క్లస్టర్ల పరిధిలో 6,500 మంది చేనేత కార్మికులు పనిచేస్తున్నారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న క్లస్టర్ పథకంలో భాగంగా జాకార్డు లిఫ్టింగ్ యంత్రాలు జిల్లాకు పంపించారు. మొదటి విడతలో రాజోళి క్లస్టర్‌కు 272, అలంపూర్‌కు 212 అందించారు. 2వ విడతలో గద్వాల, అయిజకస్టర్లకు అందించనున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ అనంతరం పంపిణీ చేస్తామని అధికారులు చెబుతున్నారు.



రాజోళిలోని గోదాంలో జాకార్డు లిఫ్టింగ్ యంత్రాలు

పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి..



చేనేత కార్మికులకు అవసరమైన జాకార్డు లిఫ్టింగ్ పరికరాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. క్లస్టర్ల వారిగా ప్రభుత్వం మంజూరు చేసింది. పంచాయతీ ఎన్నికల కోడ్ పూర్తయిన తర్వా త వీటిని ఎంపిక చేయబడిన కార్మికులకు అందచేస్తాం.

- గోవిందయ్య, జిల్లా చేనేత జౌళిశాఖ అధికారి

గుర్తులు వచ్చేశాయ్..

- ప్రింటింగ్ ప్రెస్‌లలో నాయకుల సందడి
- జోరుగా కండువాలు, స్టిక్కర్లు కొనుగోలు
- గ్రామ పంచాయతీల్లో నేటి నుంచి ప్రచారం షురూ

7

కొనసాగుతున్న భూ నిర్వాసితుల

రిలే నిరాహార దీక్షలు



రిలే నిరాహార దీక్షలో కూర్చున్న భూ నిర్వాసితులు

చారకొండ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని ఎర్రవల్లిలో భూ నిర్వాసితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం రెండవ రోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా ఎర్రవల్లి గ్రామస్థుడు ప్రకాశ్ మాట్లాడుతూ గోకారం వద్ద నిర్మిస్తున్న రిజర్వాయర్‌తో ఎర్రవల్లి, ఎర్రవల్లితండా పూర్తిగా ముంపునకు గురవుతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు. రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గించి గ్రామాలు ముంపునకు గురికాకుండా చూడాలని లేకుంటే జరుగనున్న సర్పంచు ఎన్నికలను మూకుమ్మడిగా బహిష్కరిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో భూ నిర్వసితులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం గ్రామస్థుల రాస్తారోకో

» ఖాళీ బిందెలు, డ్రమ్ములతో రోడ్డుపై బైఠాయింపు



వటువర్లపల్లిలో శ్రీశైలం - హైదరాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించిన గ్రామస్థుడు

బ్రహ్మగిరి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): గత వారం రోజులుగా తాగునీరు రావడం లేదని బుధవారం అమ్రాబాద్ మండలం వటువర్లపల్లిలో గ్రామస్థులు శ్రీశైలం - హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలు, డ్రమ్ములతో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గత వారం రోజులుగా గ్రామంలో తాగునీరు రావడం లేదని, నీటి సమస్యపైన అధికారులకు తెలియపర్చినా పట్టించుకోవడం లేదన్నారు. కలెక్టర్ స్పందించి నీటి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

ఆరబోసిన ధాన్యం దొంగలపాలు

» వర్షానికి తడవకుండా టాట్‌పాల్ షీట్స్ కప్పేందుకు రైతుల ఆరాటం



సింగారం చౌరస్తా కొనుగోలు కేంద్రం దగ్గర వర్షానికి ధాన్యం తడవకుండా కప్పిన కవర్లు

నారాయణపేట, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టించి పండించిన పంటను అమ్ముకుందామని కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తే.. అదికాస్త దొంగలపాలు అవుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నారాయణపేట మండలంలోని సింగారం చౌరస్తా దగ్గర సింగిల్ విండో కొనుగోలు కేంద్రం దగ్గర జాజాపూర్, సింగారం, శేర్నపల్లి గ్రామాల రైతులు ధాన్యాన్ని ఆరబోశారు. దీనిని ఆసరాగా చేసుకుని దొంగలు తమ పని కానిచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. బుధవారం సాయంత్రం ఆకాశం మేఘావృతమై చిరుజల్లులు కురియడంతో ధాన్యం తడవకుండా టాట్‌పాల్ షీట్స్ కప్పేందుకు రైతులు ఆరాట పడ్డారు. పెద్దగా వర్షం కురియకపోవడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా సింగారం గ్రామానికి చెందిన రైతు మిషన్ పద్మకు సంబంధించి తమ నాలుగు ఎకరాల్లో పండించిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు కొనుగోలు కేంద్రానికి తరలించారు. అయితే ఆరబోసిన వరి కుప్పల్లో మంగళవారం రాత్రి నాలుగు క్వింటాళ్ల వరకు ధాన్యం దొంగలు ఎత్తుకెళ్లినట్లు రైతు లబోదిబోమన్నారు. రైతుల ధాన్యానికి భద్రత కరువైందని రైతులు వాపోయారు.

టర్ఫ్ వికెట్ పిచ్ రెడీ

» ఎండీసీఏ మైదానంలో త్వరలో అందుబాటులోకి
» దేశవాళి, రంజీ పోటీల నిర్వహణకు అనువు
» రూ.65 లక్షల వ్యయంతో చేపట్టిన హెచ్‌సీఏ
» త్వరలోనే పెవిలియన్ నిర్మాణ పనులు



ఎండీసీఏ మైదానంలో పూర్తయిన టర్ఫ్ వికెట్ పిచ్

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నగరంలోని బోయపల్లి సమీపంలో గల మహబూబ్‌నగర్ జిల్లా క్రికెట్ సంఘం మైదానం(ఎండీసీఏ)లో అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడే టర్ఫ్ వికెట్ పిచ్‌లు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. మైదానంలో గత 11 నెలలుగా పనులు ముమ్మరంగా చేపట్టారు. తెలంగాణ ఉమ్మడి జిల్లాల్లో మొదటి టర్ఫ్ వికెట్ పిచ్‌లు మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేయడం విశేషం. గత ఏడాది అక్టోబర్‌లో టర్ఫ్ వికెట్ పిచ్‌ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ పిచ్‌లు అందుబాటులోకి వస్తే దేశవాళి, రంజీ, జాతీయస్థాయి క్రికెట్ టోర్నీలు నిర్వహించేందుకు అనువుగా ఉంటుంది. క్రికెట్ క్రీడాకారులు టర్ఫ్ వికెట్ నిర్మాణ పనులు పూర్తి కావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రూ.65లక్షల వ్యయంతో పనులు

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) రూ.65లక్షల వ్యయంతో టర్ఫ్ వికెట్ పిచ్‌లు నిర్వహించేందుకు ఎండీసీఏ మైదానానికి కేటాయించారు. దాదాపు పనులు పూర్తయ్యాయి. మైదానం మధ్యలో మూడు టర్ఫ్ వికెట్‌లు ఏర్పాటు చేస్తున్నారు. పిచ్ కోసం నల్లరేగడి, ఎర్రమట్టి, ఇసుక, కంకరతో నింపి చదును పనులు, పిచ్‌పై బార్బరస్ గడ్డి నాటారు. మైదానంలో వర్షపు నిలవకుండా ఎత్తు పెంచి మైదానం చుట్టూ అంతర్గత పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. మైదానం మొత్తం పచ్చగడ్డి(గ్రీనరీ) ఏర్పాటు చేశారు. గడ్డికి నిత్యం నీరందించేందుకు వీలుగా స్ప్రింక్లర్లు ఏర్పాటు చేశారు. మూడు టర్ఫ్ వికెట్‌లు అందుబాటులోకి రావడంతో ప్రాక్టీస్ మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. టర్ఫ్ వికెట్ సాధన చేస్తే ఎంతో మంది ప్రతిభ గల క్రీడాకారులు వెలుగులోకి రానున్నారు.

త్వరలోనే అందుబాటులోకి...



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) సౌజన్యంతో ఎండీసీఏ మైదానంలో టర్ఫ్ వికెట్ పిచ్‌ల పనులు ఇటీవలే పూర్తయ్యాయి. టర్ఫ్ వికెట్ పిచ్ త్వరలోనే ప్రారంభిస్తాం. రంజీ, దేశవాళీ మ్యాచ్‌ల నిర్వహణకు పిచ్ ఉపయోపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు ఏపీ జితేందర్‌రెడ్డి సహకారంతో త్వరలోనే ఎండీసీఏ మైదానంలో పెవిలియన్ నిర్మాణ పనులు చేపట్టనున్నాం.

- ఎం. రాజశేఖర్, జిల్లా క్రికెట్ సంఘం ప్రధాన కార్యదర్శి

రేపటి నుంచి రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నీ

» పాల్గొననున్న 34 జట్లు
» కబడ్డీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తిగౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న కబడ్డీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తిగౌడ్

మహబూబ్‌నగర్‌స్పోర్ట్స్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఇండోర్‌స్టేడియంలో ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ బాలుర టోర్నీ నిర్వహిస్తున్నట్లు కబడ్డీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి తెలిపారు. బుధవారం స్టేడియం మైదానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ జిల్లాలో 33 జిల్లాల నుంచి 34 జట్లు పాల్గొంటాయని, దాదాపు 500కు పైగా క్రీడాకారులు, ఆఫిషియల్స్ హాజరుకానున్నట్లు తెలిపారు. 5వ తేదీ సాయంత్రం 3 గంటలకు పోటీలను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, శాట్స్ చైర్మన్ శివాసేనరెడ్డి హాజరై ప్రారంభించనున్నట్లు తెలిపారు. టోర్నీలో పాల్గొనే క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. అందరి సహకారంతో టోర్నీ విజయవంతంగా నిర్వహిస్తామని, రాష్ట్రస్థాయి టోర్నీకి కేటాయించినందుకు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కాసాని వీరేష్ ముదిరాజ్, మద్ది మహేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో కబడ్డీ అసోసియేషన్ సభ్యులు దామోదర్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, రాంచంద్రయ్య, నర్సిములు, బాల్‌రాజ్, పాపరాయుడు, శ్రీనివాస్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో కలిసి పని చేద్దాం

» స్పోర్ట్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి

వనపర్తి టౌన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ మొత్తం కలిసి జిల్లాలో సమన్వయంతో పని చేద్దామని స్పోర్ట్ అథారిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తకాపు శివసేనారెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎంవైఎస్ మినీ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాహుల్‌గాంధీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఓటు చోరీ కార్యక్రమాన్ని జిల్లాలో నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని ప్రతీ మండలంలో నేటి నుంచి ఓటు చోరీపై ప్రజలలో అవగాహన కల్పిస్తూ సంతకాలు సేకరించాలన్నారు. మండల పరిధిలో 6 వేల సంతకాలు, పట్టణంలో 16 వేల సంతకాలు ప్రజల నుంచి సేకరించి ఈనెల 6వ తేదీన జిల్లా పార్టీకి అందజేయాలన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, జిల్లా మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు, విజయవర్ధన్‌రెడ్డి, గడ్డం వినోద్, పెంటన్న, గణేష్‌గౌడ్, కోళ్ల వెంకటేష్, రాములు యాదవ్, రవి కిరణ్, సమ్మద్, శ్రీనివాసరెడ్డి, జిల్లా మహిళ అధ్యక్షురాలు శ్రీలతరెడ్డి, జానకిరాములు, రోహిత్, చంద్రమౌళి, రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా క్రీడాకారుడు



విద్యార్థిని అభినందిస్తున్న హెచ్‌ఎం వెంకటనర్సయ్య

గద్వాల అర్బన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీలకు గద్వాల పట్టణంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల విద్యార్థి జయకృష్ణ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు వెంకటనర్సయ్య తెలిపారు. బుధవారం పట్టణంలో పాఠశాలలో విద్యార్థిని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌లో ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి జాతీయస్థాయికి ఎంపిక కావాలన్నారు. పోటీలకు ఎంపికైన విద్యార్థిని పీఈటీ నరేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష

కల్వకుర్తి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్షతో పాటు, జరిమానా విధిస్తూ న్యాయాధికారి తీర్పు ఇచ్చారని కల్వకుర్తి ఎస్ఐ జి.మాధవరెడ్డి తెలిపారు. ఇటీవల నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో నాగర్‌కర్నూల్ జిల్లా, కల్వకుర్తి మండలం తర్నికల్ తండాకు చెందిన వినోద్, కల్వకుర్తి ఇందిరా నగర్ కాలనీకి చెందిన ఎండీ మోతీన్‌ఖాన్‌లు మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు. వారిద్దరినీ పోలీసులు బుధవారం కల్వకుర్తిలో కోర్టులో హాజరుపరిచారు. వినోద్‌కు ఒక రోజు జైలు శిక్ష, రూ.600 జరిమానా, ఎండీ మోతిన్‌ఖాన్‌కు ఒక రోజు జైలు శిక్షతో పాటు, రూ.100 జరిమానా విధిస్తూ న్యాయాధికారి జే కావ్య తీర్పు వెల్లడించారు.

మద్యం స్వాధీనం

కల్వకుర్తి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా, కల్వకుర్తి మండలంలోని గుండూరు, ఎల్లికట్ట, తోటపల్లి గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన తనిఖీల్లో 21 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి తెలిపారు.

గంజాయి పట్టివేత

రాజాపూర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లా, రాజాపూర్ మండలంలోని ముదిరెడ్డిపల్లిలో గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని గ్రామస్థులు పట్టుకొని, ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. గ్రామంలోని మన్నెపురెడ్డి వెంచర్లో నివసిస్తున్న వేరే రాష్ట్రానికి చెందిన వ్యక్తి ఒకరు గంజాయి విక్రయిస్తున్నట్లు తెలియడంతో పట్టుకొని ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు ఎక్సైజ్ ఎస్ఐ నాగరాజు తెలిపారు.

బొలెరో ఢీ: ఒకరికి తీవ్ర గాయాలు

బాలానగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలంలోని జీడిగుట్టతండా దగ్గర బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రేడ్యా తన బైక్‌పై బాలానగర్ వైపు వస్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన బొలెరో వాహనం బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెడ్యా తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అప్రమత్తమై అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన వాహనాన్ని పోలీసులు స్టేషన్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లెనిన్ తెలిపారు.

ద్విచక్ర వాహనంపై నుంచి కింద పడి మహిళకు..

మహమ్మదాబాద్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనంపైనుంచి కిందపడిన మహిళకు గాయాలైన సంఘటన మహమ్మదాబాద్ మండలం దేశాయిపల్లి గేటు సమీపంలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళితే.. నంచర్ల గ్రామానికి చెందిన లక్ష్మీబాయి పని నిమిత్తం బుధవారం దేశాయిపల్లి గేటుకు వెళ్తుండగా తన చీరకొంగు చక్రంలో పడడంతో అక్కడికక్కడే కింద పడి తలకు తీవ్ర గాయమైంది. దీంతో స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇవ్వడంతో ఈఎంటీ జానమ్మ, పైలెట్ అక్బర్ అక్కడకు చేరుకొని ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం నిమిత్తం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

విద్యుదాఘాతంతో..

కోడేరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా, కోడేరు మమండలంలోని కొండ్రావుపల్లి గ్రామానికి చెందిన కాంట్రాక్టు ఉద్యోగి విద్యుదాఘాతంతో గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నరసింహ అనే వ్యక్తి విద్యుత్‌శాఖలో కాంట్రాక్టు ఉద్యోగిగా పని చేస్తున్నాడు. మంగళవారం గ్రామంలోని ఉన్నత పాఠశాల వద్ద విద్యుత్ సరఫరాను సరిచేస్తుండగా, విద్యుదాఘాతానికి గురయ్యాడు. విద్యుత్ శాఖ అధికారులు అతడిని కల్వకుర్తి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

గోపాల్‌పేట, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): చిన్నపాటి గొడవతో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలం కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో ఉన్న బండమీది తండాకు చెందిన ముడావత్ రాములునాయక్ (60), భార్య ముడావత్ బోజమ్మ వారికి ముగ్గురు కొడుకులు, ఒక కుమర్తె. వారికి వివాహాలు జరిగాయి. రాములు బోజమ్మతో కలిసి తండాలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులతో గొడవ పడిన రాములు ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకున్నాడు. చుట్టుపక్కల వారు గమనించి వచ్చి చూసేసరికి విగతజీవిగా కనిపించాడు.

ఈ సంఘటనపై తనకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపారు.

దూరవిద్య... ఉన్నతికి మార్గం

» ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఓపెన్ పది-3238, ఓపెన్ ఇంటర్ - 5403 అడ్మిషన్లు
» ఈ నెల 7వ తేదీ వరకు అడ్మిషన్లకు అవకాశం



నారాయణ పేట జిల్లా గుండుమాల్‌లో నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ తరగతులు

కోస్గి రూరల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నిరక్షరాస్యులు ఎక్కువ. మధ్యలో చదువు మానేసే వారు అధికమే. ఆర్థిక పరిస్థితి, కుటుంబ బాధ్యతలు, పెళ్లిళ్ల వంటి కారణాలతో చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ స్కూల్ దూర విద్య విధానం వరంలా మారింది. పదో తరగతి పూర్తయిన వారికి ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసే వెసులుబాటు కల్పిస్తుండటంతో ఏటా ప్రవేశాల సంఖ్య పెరుగుతోంది. ఉమ్మడి జిల్లాలో 118 అధ్యయన కేంద్రాల్లో ఓపెన్ స్కూల్ ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయి. అందరికీ వీలుగా సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తుండటం, ఉద్యోగాలు, ఇతర వ్యాపారాల్లో ఉన్న వారికి మరో వెసలుబాటుగా చెప్పవచ్చు.

2025-26 విద్యాసంవత్సరంలో ఓపెన్ స్కూల్‌లో ఉమ్మడి జిల్లాలో ఇప్పటి వరకు అడ్మిషన్లు

జిల్లా పేరు	పదవ తరగతి	ఇంటర్
మహబూబ్ నగర్	1158	1665
నారాయణ పేట	725	1221
వనపర్తి	387	749
జోగులాంబ గద్వాల	507	742
నాగర్ కర్నూల్	461	1026
మొత్తం	3238	5403

అడ్మిషన్లు పొందే విధానం

పదో తరగతిలో చేరాలనుకునే వారు బోనఫైడ్, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం లేదా టీసీ, ఇంటర్‌లో చేరాలనుకునేవారు వీటితో పాటు పదోతరగతి మెమో జిరాక్స్ ప్రతులను మీ సేవా కేంద్రంలో అందించాలి. ఈ నెల 7వ తేదీలోగా నిర్ణీత అపరాధ రుసుంతో దరఖాస్తు చేసుకోవాలి. అడ్మిషన్ దరఖాస్తు పత్రాలను సమీపంలోని అధ్యయన కేంద్రంలో అందజేయాలి.

పదో తరగతికి ఓసీ పురుషులు రూ. 1400లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలు రూ.1000లు, అపరాధ రుసుం రూ.100లు, ఇంటర్‌కు ఓసీ పురుషులకు 1500ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలు, రూ. 1200లు, అపరాధ రుసుం రూ. 200లు చెల్లించాలి.


అవకాశాన్ని ఉపయోగించుకోవాలి



2025-26 సంవత్సరానికి గాను ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఇప్పటి వరకు 8641 అడ్మిషన్‌లు నమోదయ్యాయి. ఓపెన్ స్కూల్‌లో చేరేందుకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ప్రత్యేక అడ్మిషన్‌లకు మరో అవకాశం కల్పించింది. చదువు మధ్యలో ఆపేసిన వారు, ప్రమోషన్‌లు పొందాలనుకునేవారు, గృహిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఈ నెల 7 వరకు సమీప మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలి.

- శివయ్య, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్

మాలాంటి వారికి ఎంతో మేలు



కుటుంబ బాధ్యతలతో చదువు మధ్యలోనే ఆపేశాను. పది, ఇంటర్. ఓపెన్ స్కూల్ విధానంలో గుండుమాల్ ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రంలో పూర్తి చేశా. మండల రెవెన్యూ కార్యాలయం గుండుమాల్‌లో రికార్డు అసిస్టెంట్‌గా ఉద్యోగం చేస్తున్నాను. నా ఉన్నతికి దూరవిద్య దోహద పడింది. ఓపెన్ స్కూల్ కల్పించిన అవకాశంతో జీవితంలో స్థిరపడినందుకు ఆనందంగా ఉంది.

- పాండురంగం, కోస్గి, నారాయణపేట జిల్లా

21న 'పదరా పోదాం మన్యంకొండ'



'పదరా పోదాం మన్యంకొండ' పోస్టర్ ఆవిష్కరణ చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మమబూబ్‌నగర్ న్యూటౌన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ధర్మవాహిని పరిషత్ పాలమూరు వారి ఆధ్వర్యంలో లోక కల్యాణార్థం హైందవ సనాతన ధర్మ పరిరక్షణ కోసం ఈనెల 21న ఉదయం 5 గంటలకు 'పదరా పోదాం మన్యంకొండ' పాదయాత్ర కార్యక్రమం చేపడ్తున్నట్లు ధర్మవాహిని పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు జోషి సంతోషాచార్యులు తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని బండ్లగేరిలోని రుక్మిణీ పాండురంగ స్వామి దేవాలయంలో పాదయాత్ర బ్యానర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్ర ఉదయం 5గంటలకు ప్రారంభమవుతుందన్నారు. దారి పొడవునా పాదయాత్ర నిర్వహించే భక్తులకు స్థానిక ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఘన స్వాగతం ఉంటుందన్నారు. ఈ పాదయాత్రల ద్వారా సమాజంలో ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తుందన్నారు. ఈ యాత్రలో పట్టణంలోని అన్ని ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన కోరారు. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు మద్దియాది రెడ్డి, స్వరలహిరి కల్చర్ అకాడమీ అధ్యక్షుడు నాయి ని భాగన్న గౌడ్, నిర్మాణ కమిటీ అధ్యక్షుడు శాంతన్న, వీహెచ్‌పీ నగర అధ్యక్షుడు డీకే ఆంజనేయులు, మన్యంకొండ దేవాలయ పాలకమండలి సభ్యులు కనికే శ్రవణ్, దేవాలయ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు, రామలింగం, లక్ష్మయ్య, గోపి, ధర్మవాహిని వలంటరీస్ తదితరులు పాల్గొన్నారు.

ఠాణాలను తనిఖీ చేసిన ఎస్పీ



పెద్దకొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ సంగ్రామ్ సింగ్‌జీ పాటిల్

కొల్లాపూర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూ ర్ సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్‌జీ పాటిల్ తనిఖీ చేశారు. ఇటీవల నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆయన బుధవారం సాయంత్రం కొల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి, కొల్లాపూర్, కోడేరు ఠాణాలను తనిఖీ చే శారు. వాటి పరిధిలో ఉన్న గ్రామాల్లో ఎన్నికల సరళి ఏ విధంగా ఉంది? నామినేషన్ క్లస్టర్ల వద్ద బందోబస్తు ఏర్పాట్లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని, పలు సూచనలు చేశారు. అదే విధంగా రౌడీ షీటర్ల వివరాలను తెలుసుకుని, వారి కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గ్రామస్థాయిలో పని చేస్తున్న విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ తమ గ్రామాల్లో ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. నేర నిరోధక చర్యల్లో భాగంగా ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చురుకుగా ముందుకు రావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది క్రమశిక్షణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ వ్యవస్థ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

గుర్తులు వచ్చేశాయ్..

» ప్రింటింగ్ ప్రెస్‌లలో నాయకుల సందడి
» జోరుగా కండువాలు, స్టిక్కర్లు, కొనుగోలు
» గ్రామ పంచాయతీల్లో నేటి నుంచి ప్రచారం షురూ



పాలమూరులో వివిధ గుర్తులతో విక్రయానికి సిద్ధంగా ఉన్న కండువాలు

మహబూబ్‌నగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా, మొదటి విడతలో పోటీ చేసే అభ్యర్థుల లెక్క తేలింది. పోటీలో ఉండే అభ్యర్థులు, వారికి కేటాయించిన గుర్తులు ఏవో తెలిసిపోయింది. బ్యాలెట్ పేపర్‌లో వారి ప్రాధాన్యతా క్రమంలో స్పష్టత వచ్చింది. దీంతో బుధవారం సాయంత్రం నుంచే అభ్యర్థులు తమ గుర్తులతో ప్రింటింగ్ కేంద్రాల వద్దకు పరుగులు తీశారు. దీంతో పాలమూరు పట్టణంలోని ప్రింటింగ్ ప్రెస్‌లన్నీ సందడిగా మారాయి. కరపత్రాలు, బ్యాలెన్ పేపర్ నమూనాలను ముద్రించుకుంటున్నారు. గుర్తులతో కూడిన కండువాలు, క్యాప్‌లు, టీషర్టులు కూడా ఇప్పటికే మార్కెట్లో సిద్ధంగా ఉన్నాయి. ఇక గురువారం నుంచి అభ్యర్థులు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం మొదలు పెట్టనున్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలవనున్నారు. తమ గుర్తులు, బ్యాలెట్ పేపర్‌పై తమ సీరియల్ నెంబర్ చూపించి ఓట్లు అభ్యర్థించనున్నారు.

రెండు తండాల్లో ఒక్కో నామినేషన్

» మరికొన్ని తండాలు, గ్రామాల్లో చర్చలు



సర్పంచు, వార్డు స్థానాలకు ఒక్కో నామినేషన్ వచ్చిన హనుమాన్‌గడ్డ తండా పంచాయతీ

కోయిలకొండ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీ ఎన్నికల రాజకీయం వేడెక్కింది. పలు గ్రామాలను ఏకగ్రీవం కోసం నాయకులు కసరత్తు ప్రారంభించారు. మహబూబ్‌నగర్ జిల్లా, కోయిలకొండ మండలంలోని పల్గు తండా, హనుమాన్‌గడ్డ తండా పంచాయతీ ల్లో సర్పంచు, వార్డు సభ్యుల స్థానాలకే ఒక్కో నామినేషనే దాఖలయ్యింది. దీంతో ఈ రెండు పంచాయతీల్లో ఎన్నిక లాంఛనంగా మారింది. గత ఎన్నికల్లోనూ మండలంలోని హనుమాన్‌గడ్డ తండా, పల్గుతండా, అయ్యవారిపల్లి, నక్కవానికుంటతండా, మోదిపూర్, నల్లవెల్లి, లింగాల్‌చేడ్, ఎల్లారెడ్డిపల్లి, అనంతాపూర్ ,శేరివెంకటాపూర్, అచార్యపూర్, ఇబ్రహీంనగర్ పంచాయతీలు ఏకగ్రీవంగా ఎంపిక అయ్యాయి. మొత్తం 11 గిరిజన తండా పంచాయతీలున్నాయి. రెండో విడత నామినేషన్ల ఉపసంహరణకు ఇంకా 3 రోజుల సమయం ఉన్నందున వాటిని కూడా ఏక్రగీవం చేసేందుకు వివిధ పార్టీల నాయకులు చర్చలు కొనసాగిస్తున్నారు.

పగలు ప్రచారం..
రాత్రి మంతనాలు

» ప్రధానంగా కుల పెద్దలతో సంప్రదింపులు
» సామాజిక వర్గాల వారీగా సమావేశాలు
» గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రయత్నాలు
» ముందస్తుగా హామీలు, నజరానాలు



వనపర్తి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : పల్లె పోరు జోరందుకున్నది. ఇప్పటికే మొదటి, రెండు విడతల ఎన్నికలకు నామినేషన్ల పర్వం ముగిసింది. బుధవారం నుంచి మూడో విడత నామినేషన్ల సమర్పణ మొదలయ్యింది. ఈ క్రమంలో గ్రామాల్లో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తల సందడి కొనసాగుతోంది. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, మద్దతు ఇస్తున్న నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుస్తున్నారు. పగలు ప్రచారం చేస్తూనే, రాత్రి వేళ మంతనాలలో నిమగ్నం అవుతున్నారు. విజయమే లక్ష్యంగా ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు. తమ అనుచరుల్లో ముఖ్యులను రంగంలోకి దించి, ఓటర్లను ఆకర్షించేందుకు యత్నిస్తున్నారు. సామాజిక వర్గాల వారీగా మద్దతు కూడగట్టడంలో తలమునకలు అవుతున్నారు. అందుకు కుల పెద్దలను సంప్రదిస్తున్నారు.

పోలింగ్ బూత్‌ల వారీగా ఉన్న ఓట్లను సామాజికవర్గాల వారీగా ఓటర్ల మద్దతు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. గెలుపు ఓటములపై ప్రభావం చూపించే పోలింగ్ బూత్‌లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. కుల సంఘాల్లో జిల్లా స్థాయి పదవుల్లో ఉన్న వారిని మచ్చిక చేసుకునే పనిలో పడ్డారు.

పలకరింపులు.. సంప్రదింపులు

ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు, కులాలు, మతాల వారీగా ఓటర్లను గుర్తించి ఆయా వర్గాలకు చెందిన పెద్దలతో మంతనాలు సాగిస్తున్నారు. సమయం దొరికినప్పుడల్లా ఫోన్లు చేసి, ఆప్యాయంగా పలుకరిస్తూ మద్దతు కోరుతున్నారు. స్థానిక సమస్యలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ప్రస్తావిస్తున్నారు. తమను గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తామని, అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తామని భరోసా ఇస్తున్నారు. అయితే ప్రస్తుతం పోటీలో ఉండే అభ్యర్థులు అనుచరుల విషయంలో కొంత సందిగ్ధానికి గురవుతున్నారు. ఉదయం ఓ అభ్యర్థికి మద్దతు ఇస్తూనే, రాత్రి వేళ మరో అభ్యర్థితో కలిసి కాలనీల్లో పర్యటిస్తున్నారు. మీకే ఓట్లు వేయిస్తామంటూ చెప్తూ వారితో మమేకం అవుతున్నారు. ఒక్కొక్కరిగా కాకుండా కొంత మందిని వెంటేసుకు వెళ్తున్నారు. వారిని బుజ్జగించి, తమ వెంటే ఉండేలా చూసుకునేందుకు అభ్యర్థులు తంటాలు పడుతున్నారు. తీరా ఎన్నికల వేళకు ఎవరు ఎవరికి మద్దతుగా నిలుస్తారో, విజయానికి సహకరిస్తారో తెలియక సతమతం అవుతున్నారు. మొత్తానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో రాజకీయ వేడి రాజుకున్నది.

'ప్రోత్సాహకం' దక్కేనా?

» ఏకగ్రీవ పంచాయతీలకు రూ. 10 లక్షలు
» ప్రకటించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం
» ఇప్పటికీ మంజూరు కాని నిధులు

నాగర్‌కర్నూల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఏకగ్రీవ పంచాయతీలకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకం అందడం లేదు. గత పంచాయతీ ఎన్నికల సమయంలో ఏకగ్రీవం అయిన పంచాయతీలకు ప్రోత్సాహకాన్ని పెంచి రూ.10 లక్షలు ఇస్తామని అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. ఆ నిధులను తక్షణమే ఆయా గ్రామ పంచాయతీల ఖాతాల్లో నేరుగా జమ చేస్తామని భరోసానిచ్చింది. దీంతో పలు గ్రామాల్లో ప్రజలు, స్థానిక నాయకులు రాజకీయాలను పక్కన బెట్టి ఏకగ్రీవంగా సర్పంచు, వార్డు సభ్యులను ఎన్నుకున్నారు. కానీ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ప్రభుత్వం నుంచి వచ్చే రూ. 10 లక్షలతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించుకోవచ్చని, అభివృద్ధి పనులకు వినియోగించుకోవచ్చని భావించారు. గ్రామాభివృద్ధిని కోరుకునే తటస్థులు ప్రధాన పార్టీలను ఒప్పించి ఏకగ్రీవ ఎన్నిక జరిగేలా చేశారు. కానీ ప్రభుత్వం నుంచి మంజూరు కావాల్సిన పోత్సాహక నిధులు ఇప్పటికీ విడుదల కాకపోవడంతో వారు నిరాశ చెందుతున్నారు.

గద్వాల జిల్లాలోనే అధికం

గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జోగుళాంబ గద్వాల జిల్లాలోని కేటీదొడ్డి, గట్టు, అయిజ, వడ్డేపల్లి, రాజోలి, ఉండవల్లి, ఇటిక్యాల మండలాల్లో అత్యధికంగా దాదాపు 50 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. నారాయణపేట జిల్లాలో 36, వనపర్తి జిల్లాలో 36, మహబూబ్‌నగర్ జిల్లాలో 29, నాగర్‌కర్నూల్ జిల్లాలో 33 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. కానీ ఇప్పటివరకు ప్రోత్సాహకం కింద నయా పైసా నిధులు విడుదల కాలేదు.

అప్పట్లో ఎన్నికల ఖర్చు రూ. 250

» 600 ఓట్ల మెజారిటీతో విజయం
» భూనీడుకు చెందిన కోట్ల నారాయణరెడ్డి



కోట్ల నారాయణరెడ్డి

కొత్తపల్లి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ప్రస్తుతం పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు చేసే ఖర్చు లక్షల రూపాయలు దాటుతోంది. కానీ 40 ఏళ్ల క్రితం ఈ పరిస్థితి లేదు. అప్పట్లో సర్పంచుగా పోటీ చేసిన కోట్ల నారాయణరెడ్డితో 'ఆంధ్రజ్యోతి' బుధవారం మాట్లాడగా, పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. నారాయణపేట జిల్లా, కొత్తపల్లి మండలంలోని భూనీడు గ్రామానికి చెందిన కోట్ల నారాయణరెడ్డి 1984లో సర్పంచ్‌గా పోటీ చేశారు. ఎన్నికల్లో పోటీకి తాను రూ.250 రూపాయలు మాత్రమే ఖర్చు చేసినట్లు తెలిపారు. అది కూడా నామినేషన్ వేసేందుకు వార్డు సభ్యులతో కలిపి రూ. 110, బాలేట్ పేపర్ల ప్రింటింగ్ కోసం రూ.140 ఖర్చు చేసినట్లు చెప్పారు. ఆ ఎన్నికల్లో తాను 600 ఓట్ల మెజారిటీతో విజయం సాధించినట్లు తెలిపారు.

అప్పట్లో ఇంత హంగామా లేదని, కుల పెద్దలకు చెప్తే చాలు.. వారే ప్రజలకు గుర్తు చూపించి ఓట్లు వేయాలని చెప్పేవారన్నారు. ప్రజలు కూడా నిజాయితీగా వ్యవహ రించేవారని, నిబద్ధతతో ఓట్లు వేసేవారని చెప్పారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని, నాయకుల తో పాటు, ఓటర్లు కూడా మారిపోయారని ఆవే దన వ్యక్తం చేశారు.



ఏకగ్రీవమైనా.. ఆగాల్సిందే

» ఎన్నికల రోజే అధికారిక ప్రకటన

మహబూబ్‌నగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి పాలమూరు జిల్లాలో మొదటి, రెండో విడత నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యింది. పలు గ్రామాలలో సర్పంచ్, వార్డు సభ్యులను ఇప్పటికే ఏకగ్రీవం చేసుకున్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో ఒకే ఒక్క నామినేషన్ దాఖలయ్యింది. అయినా అధికారులు ఇప్పుడే ప్రకటించరు. ఎన్నికల రోజే అధికారికంగా ప్రకటించి, ధ్రువీకరణ పత్రం అందిస్తారు. ఆ రోజు నుంచే వారు సర్పంచ్, వార్డు సభ్యులుగా గుర్తించబడతారు. మొదటి విడత మొదటి విడత ఎన్నికలు జరిగే గ్రామాల్లో ఈ నెల 11న, రెండో విడత ఎన్నికలు జరిగే గ్రామాల్లో 14న ఏకగ్రీవ సర్పంచ్, వార్డు సభ్యులను ప్రకటిస్తారు. అదే రోజు ఏకగ్రీవమైన వార్డు సభ్యుల లో నుంచి ఉపసర్పంచ్‌ను ఎన్నుకుంటారు.

శుభ ముహూర్తం ఎప్పుడు?

» పురోహితుల వద్దకు అభ్యర్థులు

ఎర్రవల్లి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీ ఎన్నికల సంగ్రామంలో మూడో విడత నామినేషన్‌ల పర్వం బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ చేసేవారు నామినేషన్లు వేసేందుకు శుభ ముహూర్తం చూసుకుంటున్నారు.

పురోహితులను కలిసి పేరుబలం తెలుసుకుంటున్నారు. నామినేషన్ల దాఖలుకు చివరి రోజైన 5వ తేదీ శుక్రవారం కావడం, తిథి పాడ్యమి ఉండటంతో ఆ రోజు ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉంది. ఆ రోజు మధ్యాహ్నం 1.45 నుంచి 2.45 గంటల విజయ ముహూర్తం ఉందని పురోహితుడు జయసింహ తెలిపారు.

అప్పుడు.. ఇప్పుడూ ఏకగ్రీవమే..



ఆముదాలగడ్డ తండా సర్పంచుగా ఏకగ్రీవంగా ఎన్నికైన రాంచందర్‌నాయక్

మహమ్మదాబాద్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : గత ఎన్నికల్లోనూ.. ఈ ఎన్నికల్లోనూ ఆ గ్రామం ఏకగ్రీవమే అయ్యింది. మహబూబ్‌నగర్ జిల్లా, మహమ్మదాబాద్ మండలంలోని గాధిర్యాల నుంచి ఆముదాలగడ్డ తండా విడిపోయి 2019లో ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పడింది. తొలిసారి జరిగిన ఎన్నికల్లో ఈ గ్రామం ఏకగ్రీవం అయ్యింది. సర్పంచ్‌గా గ్రామానికి రమేశ్‌ను ఎన్నుకున్నారు. అలాగే ఈ ఎన్నికల్లోనూ గ్రామస్థులు ఏకతాటిపై నిలిచి సర్పంచు, వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామానికి చెందిన రాంచందర్‌నాయక్ సర్పంచుగా, శ్రీదేవి ఉపసర్పంచుగా ఎన్నికయ్యారు. ఈ విషయంపై పరిగి ఎమ్మెల్యే పి.రామ్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఆర్గనైజరింగ్ సెక్రటరీ హర్షం ప్రకటించారు.

క్రైం కార్నర్

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



అక్కి శ్రీనివాసులుగౌడ్ (ఫైల్)

చారకొండ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. నాగర్‌కర్నూల్ జిల్లా, చారకొండ మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన అక్కి శ్రీనివాసులుగౌడ్ (40) గత నెల 28న కారులో హైదరాబాద్ నుంచి కల్వకుర్తికి వస్తున్నాడు. వెల్దండ మండల సమీపంలో, హైదరాబాద్ - శ్రీశైలం ప్రధాన రహదారిపై కారు అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అక్కి శ్రీనివాసులును కుటుంబ సభ్యులు వెల్దండలోని యెన్నం ఆసుపత్రిలో చేర్పించారు. మెరుగైన వైద్యం కోసం బుధవారం అతడిని హైదరాబాద్‌కు తీసుకెళ్తుండగా, తరలిస్తుండగా మృతి చెందాడు. అతడికి భార్య సుజాత, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

బస్సు డ్రైవర్‌పై ఆటో డ్రైవర్ దాడి



బాధితుడు బస్సు డ్రైవర్ లోకన్న

అయిజ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఆర్‌టీసీ బస్సు డ్రైవర్‌పై ఆటో డ్రైవర్ దాడి చేశాడు. ఈ సంఘటన అయిజ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో చోటుచేసుకుంది. బుధవారం ఉదయం గద్వాల డిపోకు చెందిన ఆర్‌టీసీ బస్సు అయిజ - కర్నూల్ మార్గంలో ప్రయాణిస్తోంది. అందులో భాగంగా ఉదయం కర్నూల్ నుంచి వెంకటాపూర్ మీదుగా అయిజకు వచ్చే క్రమంలో వెంకటాపూర్ స్టేజీ దగ్గర ఉన్న ఆటోను బస్సు డ్రైవర్ లోకన్న క్రాస్ చేసి ప్రయాణికుల కోసం స్టేజీలో బస్సు నిలిపారు. నా ఆటోకు తగిలిఉంటే డ్యామేజీ కాదా అంటూ ఆటో డ్రైవర్ పరమేశ్ బస్సులోకి వచ్చి దాడి చేసినట్లు లోకన్న తెలిపారు. బస్సు డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు.

కారు, ద్విచక్ర వాహనం ఢీ

- నలుగురికి గాయాలు

జడ్చర్ల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలం మల్లెబోయిన్‌పల్లి శివారులో కారు, బైకు ఢీకొని నలుగురు గాయపడ్డారు. సంఘటనకు సంబంధించి జడ్చర్ల ఎస్ఐ మల్లేశ్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. భూత్పూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన మునయ్య ద్విచక్ర వాహనంపై ఈ నెల 2న అత్తగారి ఊరు జడ్చర్ల మండలంలోని నసరుల్లాబాద్ గ్రామానికి వెళ్లాడు. భార్య, పిల్లలను బైక్‌పై ఎక్కించుకుని భూత్పూర్ వైపు వస్తుండగా, వెనక నుంచి వచ్చిన కారు ఢీ కొట్టింది. ప్రమాదంలో భార్య వసంతకు తీవ్ర గాయాలయ్యాయి. మునయ్యతో పాటు కుమారుడు శ్రావణ్, కుమార్తె నిహారికలు స్వల్పంగా గాయపడ్డారు. వసంతను అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్‌లోని వెల్‌నెస్ ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై బాధితుడి సోదరుడు యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడ్తున్నట్లు ఎస్ఐ మల్లేశ్ తెలిపారు.

మహిళ అదృశ్యం

నవాబ్‌పేట, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : కూలి పనులకు వెళ్లిన మహిళ ఇంటికి తిరిగి రాలేదు. మహబూబ్‌నగర్ జిల్లా, నవాబ్‌పేట మండలంలోని హన్మసానిపల్లి గ్రామంలో జరిగింది. ఎస్ఐ విక్రం కథనం ప్రకారం... గ్రామానికి చెందిన మమత, గోపాల్ దంపతుల మధ్య గొడవలు తలెత్తాయి. దీంతో మమత తన తల్లిగారింటి వద్దే ఉంటోంది. గత నెల 19న కూలి పనులకు వెళ్లిన మమత ఇంటికి తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన తమ్ముడు మహేశ్ బంధువుల ఇళ్లలో వెతకగా ఫలితం లేకపోయింది. దీంతో అతడు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సమస్యలు తక్షణం పరిష్కరించాలి

» జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లక్ష్మి
» గద్వాల గిరిజన వసతిగృహం ఆకస్మికంగా తనిఖీ



విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్న న్యాయాధికారి టీ లక్ష్మి

గద్వాల క్రైం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : వసతిగృహంలో సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టి. లక్ష్మి అధికారులను ఆదేశించారు. జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలుర వసతిగృహాన్ని బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదిని, సరుకుల నాణ్యత, నిల్వ విధానం, పరిశుభ్రతలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆహారం నాణ్యత, విద్యాబోధనలో సమస్యలను ఆరాతీశారు. వసతి గృహంలో వాటర్ ఫిల్టర్ లేకపోవడంతో తాగునీటి నాణ్యతపై సందేహాలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. భవనం శిథిలావస్థలో ఉందని, ఇబ్బందులు తలెత్తక ముందే వసతిగృహాన్ని నూతన భవనంలోకి మార్చేలా చూడాలని అధికారులకు సూచించారు.

స్నానశాలలు, మరుగుదొడ్లు శుభ్రంగా లేవన్నారు. సోషల్ వెల్ఫేర్ అధికారి, వార్డెన్, ఫుడ్‌సేఫ్టీ అధికారిని పిలిపించారు. ఆహార నాణ్యత, ప్రమాణాలు, భవనం భద్రతపై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో వివరణ కోరారు. గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆమె వెంట లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.రాజేందర్, బి. శ్రీనివాసులు, డి. లక్ష్మణస్వామి ఉన్నారు.

మహిమాన్వితం మద్దిమడుగు క్షేత్రం

- వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



అగ్ని గుండాన్ని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల

పదర, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లాలోని మద్దిమడుగు క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా బుధవారం ఉదయం తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చిన అర్చకులు విఘ్నేశ్వర, గవ్యాంతర, మూల మంత్ర పూజలు చేశారు. రుద్ర, మాన్యుసూక్త హోమం నిర్వహించారు. రాత్రి సీతారాముల కల్యాణాన్ని అంతరంగ వైభవంగా జరిపించారు. భక్తులు, హనుమాన్ మాలధారులు గురుస్వాముల ఆధ్వర్యంలో గరుడవాహన సేవ నిర్వహించారు. అనంతరం ప్రధాన అర్చకులు వీరయ్యశాస్త్రి, రఘుశర్మ, త్రిపాఠీలు హనుమాన్ మహాపడిపూజ నిర్వహించారు. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు స్వామి వారిని దర్శించుకొని నైవేద్యం సమర్పించారు.

అంతకుముందు అగ్ని గుండం వద్ద బాపూజీ సమక్షంలో పూజలు నిర్వహించారు. ఆయన వెంట బీజేపీ మండల అధ్యక్షుడు రవిముదిరాజ్, నాయకులు గోలి శ్రీను, రామోజీ, మల్లేశ్, రఘు ఉన్నారు. ఉత్సవాల సందర్భంగా అమ్రాబాద్ సీఐ శంకర్ నాయక్, పదర ఎస్ఐ శ్రీను సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. అవసరమైన భక్తులకు పదర పీహెచ్‌సీ సిబ్బంది వైద్య సేవలు అందిస్తున్నారు. గురువారం ఉదయం స్వామివారికి 108 కలశాలతో మహాస్నపనం నిర్వహించనున్నారు.

ఘనంగా పడమటి అంజన్న ప్రభోత్సవం



ప్రభోత్సవానికి తరలివచ్చిన భక్తులు

మక్తల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : నారాయణపేట జిల్లా, మక్తల్ పట్టణంలో పడమటి అంజన్న బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు బుధవారం రా త్రి ప్రభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంత కు ముందు ఉదయం 10 గంటలకు పవమాన హోమం జరిపించారు.

సాయంత్రం ఆలయం నుంచి ఉత్సవమూర్తిని ఊరేగింపుగా తీసుకెళ్లి, ప్రభపై ఉంచారు. ప్రత్యేక పూజల అనంతరం 6.30 గంటలకు ప్రభను ముందుకు లాగారు. ఈ సందర్భంగా అంజన్న నామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. కార్యక్రమంలో ధర్మకర్త ప్రాణేషాచారి, ఈవో కవిత, అర్చకులు అరవిందాచారీ, అంజన్‌ప్రసాద్, వాదిరాజ్, శ్రీనివాస్ పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు గురువారం సాయంత్రం 6.30 గంటలకు రథోత్సవం నిర్వహించనున్నట్లు ఈవో కవిత, ధర్మకర్త ప్రాణేషాచారి తెలిపారు.

వైభవంగా రథోత్సవం



దత్తాత్రేయ స్వామి రథాన్ని లాగుతున్న భక్తులు

మక్తల్ రూరల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : నారాయణపేట జిల్లా, మక్తల్ మండలంలోని మంథన్‌గోడ్ సమీపంలోని దత్తాత్రేయ స్వామి రథోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, డోలారోహణం నిర్వహించారు. స్థానిక యువకులకు సందెరాళ్ల ఎత్తే పోటీలు నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా రథం వద్దకు తీసుకొచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకుల ఆధ్వర్యంలో భక్తులు రథాన్ని ముందుకు లాగారు.



ఇంటర్వ్యూ..

సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక నిఘా

● కేటీ మల్లేశ్, ఎస్‌ఐ



గట్టు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు గ్రామాల్లో ఎన్నికల నియమాలను పాటించాలని ఎస్‌ఐ కేటీ మల్లేశ్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా కోడ్ అమలులో ఉన్నందున ప్రతీ ఒక్కరూ ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి సహకరించాలని కోరారు. బుధవారం ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో పలు విషయాలు వివరించారు.

గ్రామాల్లో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

సర్పంచ్ ఎన్నికల దృష్ట్యా మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి అన్ని గ్రామాల్లో భద్రతా ఏర్పాట్లు చేశాం. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటాం.

మండలంలో సమస్యాత్మక గ్రామాలు ఉన్నాయా?

మండలంలో 11 గ్రామాలను గుర్తించాం. వాటిలో రాయపురం, ఆలూరు, ఆరగిద్ద, గొర్లఖాన్‌దొడ్డి, బోయలగూడెం, ఇందువాసి, బల్గెర, పెంచికలపాడు, లింగాపురం, మాచర్ల ఉన్నాయి. ఎన్నికల దృష్ట్యా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు.

ఓటర్లను ప్రలోబపెడితే ఎవరికి ఫిర్యాదు చేయాలి?

ప్రలోభాలకు గురి చేస్తే 100 నంబర్‌కు గానీ, గట్టు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. ఓటర్లను ఎవరూ ప్రలోబాలకు గురిచేయొద్దు.

ఓటర్లకు మీరు ఇచ్చే సూచనలు ఏమిటి?

శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించాలి. స్వచ్ఛందంగా ఓటింగ్‌లో పాల్గొనాలి.

న్యూస్ బాక్స్

వివక్ష పాటించడం తగదు

● ఎంఈవో నరసింహ

వడ్డేపల్లి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): సమాజంలో అందరితో పాటు దివ్యాంగులను సమానంగా చూడాలని, వారిపట్ల న్యూనతా భావం తగదని మండల విద్యాధికారి బి.నరసింహ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగు ల దినోత్సవాన్ని బుధవారం వడ్డేపల్లి భవిత కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు మీనాదేవి, విజయమ్మ, ఉపాధ్యాయి నులు అనురాధమ్మ, వెంకటనర్సమ్మ, ప్రత్యేక బోధకులు సునీల్, నరసింహ, లక్ష్మీ ఉన్నారు.

నాణ్యమైన ఆహారం అందించాలి : ఎంఈవో

ఇటిక్యాల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నాణ్యతతో కూడిన భోజనం విద్యార్థులకు అందజేయాలని ఎంఈఓ వెంకటేశ్వర్లు నిర్వాహకులకు సూచించారు. బుధవారం ఇటిక్యాల గురుకుల బాలుర పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించడంతో పాటు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. పరిశుభ్రత, హైజీన్ నిర్వహణ వంటి అంశాలపై వారికి అవగాహన కల్పించారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

● సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పేరు నరసింహ

గద్వాల టౌన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మెదక్ జిల్లా కేంద్రంలో ఈనెల 7, 8, 9వ తేదీల్లో నిర్వహిస్తున్న యూనియన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పేరు నరసింహ కోరారు.పట్టణంలోని యూనియన్ కార్యాలయం వద్ద బుధవారం మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. జిల్లాలోని అనుబంధ సంఘాల నాయకులు, కార్మికులు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ, గట్టన్న, హనుమంతు, దేవదాస్, శ్రీనివాస్, వెంకటన్న, ఆనంద్ ఉన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి



డ్రైనేజీని చూపుతున్న రామచంద్రారెడ్డి

అయిజ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): అయిజకు పెద్ద సమస్యగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను అధికారులు పట్టించుకోవటం లేదంటూ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి విమర్శించారు. బుధవారం అయిజ మునిసిపాలిటీలోని భరత్‌నగర్ కాలనీలో పార్టీ తరఫున పట్టణ అధ్యక్షుడు భరత్‌రెడ్డితో కలిసి పర్యటించారు. ఈకాలనీలో ఆరు నెలలుగా మురుగు కాలువలు శుభ్రం చేయలేదని తెలిపారు. కాలువలో ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు పెరిగాయన్నారు. మురుగునీరు నిలిచి దుర్గంధం దుర్వాసన వస్తోందని తెలిపారు. దీని కారణంగా వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. స్థానిక సమస్యలపై అధికారులు, ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు పట్టించుకోవటం లేదని ఆరోపించారు. రాష్ట్ర ఆదాయంలో ముందంజలో ఉన్న అయిజ మునిసిపాలిటీ అభివృద్ధిలో వెనుకబడి ఉందని తెలిపారు. అధికారులు పారిశుద్ధ్య చర్యలపై దృష్టి సారించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో నాగరాజు, ఖుషి, నర్సింహులు, విఠల్, సునంద, లక్ష్మన్న పాల్గొన్నారు

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



గద్వాలలో ర్యాలీ నిర్వహిస్తున్న దివ్యాంగులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

● అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

● ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

గద్వాల టౌన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : దివ్యాంగులను అన్నివిధాలా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. దివ్యాంగుల సంక్షేమంతో పాటు వారి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జిల్లా కేంద్రంలోని ఇండోర్ మైదానంలో దివ్యాంగులు, వయో వృద్ధులు, మహిళా సంక్షేమ శాఖ, గ్రామీణ మహిళాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని మరో అదనపు కలెక్టర్ నర్సింగరావుతో కలిసి లక్ష్మీనారాయణ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ దివ్యాంగుల కోసం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ దివ్యాంగులైన మహిళల కోసం ప్రత్యేక స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. అంతకుముందు దివ్యాంగులు స్థానిక పాత బస్టాండ్ సర్కిల్‌లో మానవహారం నిర్వహించారు. అక్కడ నుంచి ర్యాలీగా ఇండోర్ స్టేడియానికి చేరుకున్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సునంద, డీఈవో విజయలక్ష్మి, డీవైఎస్‌వో కృష్ణయ్య, డీఆర్‌డీఏ ఏపీడీ శ్రీనివాసులు, డీసీపీవో నరసింహ, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ప్రతినిధులు శ్రీనివాసులు, లక్ష్మణస్వామి, జిల్లా దివ్యాంగుల సేవాసంఘం నాయకులు ఉన్నారు.

● మునిసిపల్ కార్యాలయంలో: పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం వద్ద మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ జానకీరామ్‌సాగర్ దివ్యాంగులతో కలిసి కేక్ కట్‌చేసి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకులు చంటి, వీరస్వామి, లక్ష్మీకాంతారెడ్డి, మెప్మా సిబ్బంది వెంకటేశ్వర్లు, శ్రీకర్, నాయకులు శాలిమియా, ఎజాజ్, ఉన్నారు.

● మనోధైర్యం నింపాలి : ఎంఈవో

ఉండవల్లి : దివ్యాంగుల్లో మనోధైర్యం నింపితే ఏ రంగంలోనైనా ప్రతిభ కనబరచి రాణిస్తారని మండల విద్యాధికారి శివప్రసాద్ అన్నారు. వారి హక్కులు, సమానత్వంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం ఉండవల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. చిత్రలేఖనం, పరుగు పోటీలు నిర్వహించారు. అంతకుముందు గ్రామంలో వారితో కలిసి ఎంఈవో, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హేమలత, మునిస్వామి, రేణుక, ప్రియదర్శిని, సీఆర్‌పీ శ్రీదేవి ఉన్నారు.

ఎన్నికల్లో శాంతియుతంగా పాల్గొనాలి

● ఎస్పీ శ్రీనివాసరావు



ఎర్రవల్లిలోని పోలింగ్ స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల క్రైం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రజలు, అభ్యర్థులు శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని, మీ భద్రతే మా బాధ్యత అని ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ, మూడో విడత నామినేషన్ ప్రారంభ ప్రక్రియ ఒకే రోజు జరుగుతున్నందున ఎస్పీ శ్రీనివాసరావు బుధవారం జిల్లాలోని ఇటిక్యాల, ఎర్రవల్లి, అలంపూర్, మానవపాడు, ఉండవల్లిలో పర్యటించారు. ఎర్రవల్లి పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అ క్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి గొడవలకు తావులేకుండా కొనసాగించాలన్నారు. ప్రజల భద్రత కోసం అహర్నిశలు పాటు పడతామని, ఎవరైనా ఒత్తిడికి గురి చేస్తే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎన్నికలు ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగ అని, అభ్యర్థులు భయం, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులపై ఎవరైనా ఒత్తిడి, బెదిరిస్తే, ఉపసంహరణకు బలవంతం చేస్తే వారు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని చెప్పారు. వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.

వసతి గృహాల్లో శుభ్రత పాటించాలి

● చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ సహదేవుడు



విద్యార్థులకు వడ్డిస్తున్న అల్పాహారాన్ని పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ సహదేవుడు

గద్వాల క్రైం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): వసతిగృహ విద్యార్థులకు మెనూ ప్రకారమే ప్రతిరోజు నాణ్యమైన ఆహార పదార్థాలను ఇవ్వాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ సహదేవుడు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్టీ వసతిగృహాన్ని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ సహదేవుడు సందర్శించి వసతిగృహంలోని మౌలిక వసతులు, ఆహారపు మెనూ, ఆహార నాణ్యత, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై వార్డెన్ పవన్‌కుమార్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఇటీవలే ఫుడ్ పాయిజన్‌కు గురైన విద్యార్థులను వ్యక్తిగతంగా పరామర్శించి వారు ఆరోగ్యంగానే ఉన్న తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారు తీసుకుంటున్న ఆహారాన్ని కూడా ప్రత్యక్షంగా పరిశీలించడంతో పాటు వారితో కలిసి అల్పాహారం తీసుకున్నాడు. అనంతరం వంటగది, స్టోర్ రూమ్‌ను పరిశీలించి అక్కడ ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించారు. అలాగే పిల్లల ఆరోగ్యం, భద్రత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని వార్డెన్‌ను కోరారు.

కార్యక్రమంలో బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్, వసతిగృహ వార్డెన్ పవన్‌కుమార్, హెల్త్‌వర్కర్ ఉన్నారు.

గ్రామ పంచాయతీకి భారీగా సమకూరిన ఆదాయం

మల్దకల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) రెండో విడత పంచాయతీ పోరు సందర్భంగా మల్దకల్ మేజర్ గ్రామ పంచాయతీ మూడు రోజుల వ్యవధిలో రూ.1,62,360 ఆదాయం సమకూరింది. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పంచాయతీకి ఎలాంటి పన్ను బకాయి లేకుండా ఉన్న అభ్యర్థుల నుంచే నామినేషన్లు తీసుకుంటుండడంతో, పోటీలో ఉండే ఆశావహులందరూ తాము ఎంతోకాలంగా గ్రామ పంచాయతీకి చెల్లించకుండా ఉన్న అన్నిరకాల పన్నులను చెల్లిస్తున్నారు. మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచుకు ఎనిమిది మంది నామినేషన్ వేయగా వార్డు సభ్యులకు 36మంది నామినేషన్ వేశారు. ఎన్నికల సందర్భంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పన్నులు వసూలవుతున్నాయని అధికారులు తెలిపారు.

భక్తులకు నీటి వసతి ఏర్పాటు

● జాతరలో ట్యాంకర్లను ఏర్పాటు చేసిన బ్యాంకు అధికారులు

మల్దకల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో కొనసాగుతున్న స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు స్థానిక యూనియన్ బ్యాంకు అధికారులు బుధవారం నుంచి ఉచితంగా తాగునీటి సౌకర్యం కల్పించారు. వీటిని ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, కార్యనిర్వహణాధికారి సత్యచంద్రారెడ్డి, బ్యాంకు మేనేజర్ నరేశ్‌యాదవ్ సంయుక్తంగా ప్రారంభించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నాగేంద్రబాబు, సిబ్బంది, పురప్రముఖులు సీతారాంరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాజు, నరేందర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామికి న్యాయాధికారి ప్రత్యేక పూజలు



మల్దకల్ ఆలయంలో పూజలు చేస్తున్న న్యాయాధికారి ఉదయ్ నాయక్

మల్దకల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో వెలసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామిని బుధవారం గద్వాల అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి దారావత్ ఉదయ్‌నాయక్ దర్శించుకున్నారు. ఆలయాన్ని కుటుంబ సమేతంగా చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ పండితులు వారితో స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ అధికారులు ఆయనకు స్వామివారి చరిత్రను వివరించారు. ఆయన వెంట పట్వారి అరవిందరావు, వాల్మీకి అర్చకులు తదితరులు ఉన్నారు.

శబరిమలకు తరలిన స్వాములు



అయ్యప్పస్వామి ఆలయంలో ఇరుముడి కార్యక్రమంలో స్వాములు, భక్తులు

గద్వాలఅర్బన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప స్వాములు శబరిమల యాత్రకు తరలి వెళుతున్న సందర్భంగా బుధవారం పట్టణంలోని పాత హౌసింగ్‌బోర్డు కాలనీలోని అయ్యప్పస్వామి ఆలయంలో అర్చకులుస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో గురుస్వాములు రాములు, చిరంజీవి, పాలశ్రీను ఆధ్వర్యంలో స్వాములు ఇరుముడి కట్టించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇరుముడులను తలపై ఉంచుకుని అయ్యప్ప నామస్మరణతో కుటుంబసభ్యులు, పెద్దలు, బంధుమిత్రులు ఆశీర్వాదం తీసుకుని వాహనాల్లో స్వాములు శబరిమలకు తరలివెళ్లారు.

హిందువులకు సీఎం క్షమాపణ చెప్పాలి



గద్వాలలోని పాతబస్టాండ్ వద్ద నిరసన తెలుపుతున్న బీజేపీ శ్రేణులు

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు

గద్వాల టౌన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): హిందూ దేవతల పట్ల చులకనగా వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూవులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు డిమాండ్ చేశారు. సీఎం వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ నాయకులు బుధవారం పట్టణంలోని పాతబస్టాండ్ సర్కిల్‌లో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడిన రామాంజనేయులు, పార్టీ అగ్రనాయకత్వం మెప్పు పొందేందుకే రేవంత్‌రెడ్డి హిందూ దేవతల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఉన్న హిందూ వ్యతిరేక, ముస్లిం అనుకూల ధోరణి ముఖ్యమంత్రి వ్యాఖ్యలతో మరోసారి బహిర్గతమైందన్నారు. హిందువుల పట్ల వ్యతిరేఖభావం ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి గుణపాఠం తప్పదన్నారు. గతంలో హిందుగాళ్లు బొందుగాళ్లు అంటూ అహంకారపూరిత వ్యాఖ్యల చేసిన కేసీఆర్‌ను ప్రజలు ఎన్నికల్లో బొందపెట్టారని, అదే గతి రేవంత్‌రెడ్డికి తప్పదన్నారు. మహిళా, యువమోర్చా నిర్వహించిన కార్యక్రమంలో బండల వెంకట్రాములు, శ్యామ్‌రావు, రవికుమార్ ఎగ్బోటే, రజక జయశ్రీ, సుమత మధుగౌడ్, చిత్తారి కిరణ్, దేవదాసు, నరసింహ ఉన్నారు.

నామినేషన్ కేంద్రాల పరిశీలన

● మూడో విడత నామినేషన్లు ప్రారంభం

● నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ట్రైనీ అడిషనల్ కలెక్టర్



భీమవరంలో ఎంపీడీఓతో మాట్లాడుతున్న ట్రైనీ అడిషనల్ కలెక్టర్ రాజ్‌కుమార్

అలంపూర్ డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి విడతల వారీగా నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఇందులో భాగంగానే బుధవారం మూడో విడత నామినేషన్ల ప్రక్రియను అలంపూర్ మండలంలో 14 గ్రామాల కోసం మొత్తం ఐదు నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభించారు. అలాగే మండలంలో నామినేషన్ కేంద్రాలను ట్రైనీ అడిషనల్ కలెక్టర్ రాజ్‌కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించి కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు ఇవ్వకుండా చూడాలని చెప్పారు. మొదటి రోజు ఐదు నామినేషన్ కేంద్రాల్లో 9 సర్పంచు, 10 మంది వార్డుసభ్యులకు నామినేషన్లు వేశారని ఎంపీడీవో పద్మావతి తెలిపారు.

ప్రలోభాలకు గురిచేస్తే చర్యలు తప్పవు

● ఎస్‌ఐ నాగశేఖర్ రెడ్డి

వడ్డేపల్లి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): సర్పంచు ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా బరిలో ఉన్న అభ్యర్థులను ప్రలోభాలకు గురిచేస్తే చర్యలు తీసుకుంటామని శాంతినగర్ ఎస్‌ఐ నాగశేఖర్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం శాంతినగర్‌లోని స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌ఐ మాట్లాడారు. వడ్డేపల్లి మండలంలో నామినేషన్ల ప్రక్రియ ముగిసిందన్నారు. పది పంచాయతీలకుగాను సర్పంచు అభ్యర్థులు, వార్డు మెంబర్లు నామినేషన్లను వేశారని తెలిపారు. మండల పరిధిలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని, ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులను బెదిరించినా, నామినేషన్లు వెనుకకు తీసుకోవాలని భయపెట్టినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవన్నారు. ఎన్నికలు జరిగే ఆయా గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వేచ్ఛా వాతావరణంలో ఓట్లు వేయడానికి అభ్యర్థులతో పాటు వార్డు మెంబర్లు సహకరించాలని కోరారు. వడ్డేపల్లి మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఎన్నికలు జరిగే విధంగా అందరూ సహకరించాలన్నారు. గ్రామాల పరిధిలో ఎవరైనా ప్రలోభాలు, భయాందోళనలు, ఇబ్బందులకు గురిచేసినా పీఎస్ నెంబర్లకు ఫోన్ ద్వారా తెలపాలన్నారు. శాంతినగర్ పోలీసులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు.

మూడో విడత నామినేషన్ల జోరు



ఉండవల్లి మండలం బొంకూరులో నామినేషన్ వేస్తున్న సర్పంచు అభ్యర్థి బీచుపల్లి

అలంపూరు చౌరస్తా, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఉండవల్లి మండల పరిధిలోని 15 గ్రామ పంచాయతీలలో 9మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో తిరుపతన్న తెలిపారు. బైరాపురం 2, బొంకూరు 1, కంచుపాడు 1, మారమునగాల1, ఒకరు మొత్తం సర్పంచు పదవికి ఐదుగురు, వివిధ గ్రామాల్లో నలుగురు వార్డు మెంబర్లకు నామినేషన్లు వేసినట్లు తెలిపారు.

● 14 మంది నామినేషన్లు

ఎర్రవల్లి: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మూడో విడత ఎన్నికల్లో భాగంగా బుధవారం నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగింది. మండల పరిధిలోని క్లస్టర్ ప్రకారం నాలుగు చోట్ల ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాల్లో మొత్తం 15 గ్రామ పంచాయతీలకు గాను 14 మంది సర్పంచ్ అభ్యర్థులు, 20 మంది అభ్యర్థులు వార్డు సభ్యులకు నామినేషన్ దాఖలు చేసినట్లు మండల పరిషత్ అధికారి సాయిద్ ఖాన్ తెలిపారు. ఎర్రవల్లి-1 కేంద్రంలో 4, ఎర్రవల్లి-2 కేంద్రంలో 4, కోదండాపురం కేంద్రంలో 3, ధర్మవరం కేంద్రంలో 3 సర్పంచుల నామినేషన్లు వేశారని అధికారులు తెలిపారు. ఎర్రవల్లిలో నామినేషన్ కేంద్రాలను ఎస్పీ శ్రీనివాసరావు పరిశీలించారు. అక్కడి రిటర్నింగ్ అధికారులతో మాట్లాడారు. ఆయన వెంట ఇటిక్యాల ఎస్‌ఐ రవినాయక్ ఉన్నారు.

● మానవపాడు : మండల పరిధిలోని 17 గ్రామాల్లో సర్పంచు ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. నాలుగు క్లస్టర్లను ఏర్పాటు చేయగా, బోరవెల్లి క్లస్టర్ పరిధిలో నారాయణపురం నుంచి ఒకటి, పల్లెపాడు నుంచి ఒకటి, కలుకుంట్ల నుంచి ఒక నామినేషన్ దాఖలైందని ఎంపీడీవో రాఘవ తెలిపారు.

● నాలుగు నామినేషన్లు తిరస్కరణ

అయిజ : నామినేషన్ల పరిశీలన బుధవారంతో పూర్తయ్యింది. అయిజ మండల పరిధిలోని 28 గ్రామ పంచాయతీలకు 2వ విడతలో భాగంగా ఎన్నికలు నిర్వహించతలపెట్టారు. అందులో భాగంగానే నవంబరు 30వ తేదీ నుంచి డిసెంబరు 2వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించారు. మండలం మొత్తంగా 28 గ్రామ పంచాయతీలకు సర్పంచు కోసం 171,270 వార్డు సభ్యులకు 532 దాఖలయ్యాయి. వాటిని 3వ తేదీ బుధవారం అధికారులు పరిశీలించారు. అందులో వార్డు సభ్యులకు సంబంధించి నాలుగు తిరస్కరణకు గురయినట్లు ఎంపీడీఓ భాస్కర్ తెలిపారు.

డిజిటల్ భద్రతపై అందరికీ అవగాహన తప్పనిసరి



పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

గద్వాలక్రైం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): సైబర్ ప్రపంచం వేగంగా విస్తరిస్తున్న తరుణంలో ప్రజల భద్రతను కాపాడే కర్తవ్యాన్ని మరింత బలపరిచే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖ ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని డి-4-సి సిబ్బంది రమేశ్‌చారి, పట్టణ సైబర్ వారియర్ రాజు అన్నారు. బుధవారం ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు చెనుగోనిపల్లి మండల పరిషత్ పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేటి డిజిటల్ వాతావరణంలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద నష్టానికి దారితీస్తుందన్నారు. ఆన్‌లైన్ లావాదేవీలు పెరగడం, సోషల్ మీడియా వినియోగించడం, విస్తరించడం వంటివి సైబర్ నేరగాళ్లకు కొత్త అవకాశాలను కల్పించిందని, లోన్ అప్ ఫ్రాడ్, ఇన్వెస్టిమెంట్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, ఫెక్ ట్రేడింగ్ మొదలైన వాటిపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. డిసెంబరు 2 నుంచి జనవరి 12 వరకు కొనసాగుతున్న ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్ ప్రచారం ద్వారా ప్రతీ ఇంటికి సైబర్ భద్రత సందేశాన్ని చేరవేయడమే పోలీసుల లక్ష్యమన్నారు. అనంతరం పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ ఉమాదేవి, ఉపాధ్యాయులు రాజేశ్వరి, సరేందర్, అబ్దుల్ అయుమ్, విద్యార్థులు ఉన్నారు.

మెడికల్ కళాశాల, ఆస్పత్రిలో కార్మికుల సంఖ్య పెంచాలి

● ఆసుపత్రి ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా



మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆంజనేయులు

గద్వాల క్రైం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మెడికల్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికుల సంఖ్యను ఉన్న కార్మికులకు పనిభారం తగ్గించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. కొత్త టెండర్లను పిలిచి కార్మికుల సంఖ్యను పెంచడంతో పాటు వారికి వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు కార్మికులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్ల కాలపరిమితి దాటినందున వెంటనే పాతటెండర్లను రద్దుచేసి కొత్త టెండర్లను పిలువాలన్నారు. కార్మికులు అనేక సంవత్సరాల నుంచి తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సరైన వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వేతనాలు వెంటనే పెంచాలని, ఆసుపత్రిలో ఉన్న బెడ్లకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. కాంట్రాక్టర్ అందుబాటులో లేకపోవడంతో సూపర్‌వైజర్లతో కార్మికులు వేధింపులకు గురవుతున్నారన్నారు. ఆసుపత్రిలో 320 బెడ్లకు 60 మంది లోపే సిబ్బంది ఉండటం దారుణమన్నారు. ఈ నెల 5న తలపెట్టిన చలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అనంతరం మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయ్‌మెంట్ యూనియన్ అధ్యక్షుడు వెంకటస్వా మి, ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పరశు, ఉపాధ్యక్షుడు, సహాయ కార్యదర్శులు మతిన్, లక్ష్మణ్, అంజి, కార్మికులు కన్నా, వెంకటేశ్వరి, చిట్టెమ్మ, జయమ్మ, లక్ష్మి ఉన్నారు.